గుంతలమయంగా లఖ్నాపూర్ రోడ్డు

వినాయక నిమజ్జనానికి ఇబ్బందులు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న ప్రజలు

పరిగి, సెప్టెంబర్ 4: పరిగి మండలంలోని లఖ్నాపూర్ రోడ్డు గుంతలమయంగా మారింది. కొన్నిచోట్ల పెద్ద పెద్ద గుంతలతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నియోజకవర్గంలోనే అతిపెద్దదైన లఖ్నాపూర్ ప్రాజెక్టు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నిండి పోయి మత్తడి దుంకుతున్నది. దీంతో లఖ్నాపూర్ ప్రాజెక్టు అందాలు వీక్షించేందుకు వివిధ గ్రామాల నుంచి సందర్శకులు ప్రాజెక్టు దగ్గరకు వెళ్తున్నారు. మోటార్‌సైకిళ్ల మొదలుకొని కార్లలో కుటుంబసభ్యులతో కలిసి ప్రాజెక్టు సందర్శనకు వెళ్తుండగా గుంతలమ య మైన రోడ్డుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంతసేపు గడిపేందుకు ప్రాజెక్టు దగ్గరకు వెళ్దామంటే ఈ గుంతల రోడ్డుతో చికాకు కలుగుతుందని వాపోతున్నారు.

లఖ్నాపూర్‌లోనే వినాయక విగ్రహాల నిమజ్జనం...

ఇదిలావుండగా వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పరిగి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలలో ప్రతిష్టించే వినాయక విగ్రహాలను లఖ్నాపూర్ ప్రాజెక్టులోనే నిమజ్జనం చేస్తారు. ఇళ్లలో ప్రతిష్టించిన చిన్న గణపయ్యలను సైతం మోటార్ సైకిళ్లు, కార్లలో కుటుంబ సమేతంగా తీసుకువచ్చి లఖ్నాపూర్‌లో విగ్రహాలను నిమ జ్జనం చేయడం జరుగుతుంది. వినాయక చవితి తర్వాత మూడవ రోజు నుంచి విగ్రహాల నిమ జ్జనం ప్రారంభమవుతుంది. లఖ్నాపూర్ ప్రాజెక్టుకు వెళ్లడానికి ఇదొక్కటే రహదారి ఉండడం, వందకు పైగానే వినాయక విగ్ర హాలు నిమజ్జనానికి తీసుకు వెళ్ల డం, ఇళ్లలో ప్రతిష్టించిన గణ పయ్యల నిమజ్జనానికి లఖ్నా పూర్ ప్రాజెక్టుకు వెళ్లనుండగా గుంతలమయమైన రోడ్డుతో ఇబ్బందులు తలెత్తుతాయని ఆయా గ్రామాల వినాయక మం డపాల నిర్వాహకులు పేర్కొంటున్నారు. పెద్ద పెద్ద గుంతలతో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి రాత్రి సమయంలో తర లించడంలో ఇబ్బందులు ఏర్పడతాయని, ఇటీవల చాలా పెద్ద విగ్రహాల ఏర్పాటు జరుగుతుందని, పెద్ద విగ్రహాలను గుంతల మయమైన రోడ్డులో తరలించడం చాలా ఇబ్బందని చెప్ప వచ్చు. ఈ నేపథ్యంలో రోడ్డును పూర్తిస్థాయిలో మర మ్మతు చేయించాలని, కేవలం మట్టి పోసి వదిలేయడం కాకుండా బీటీ తోనే మరమ్మతు చేయించాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బాధితకుటుంబానికి అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల, సెప్టెంబర్ 4: బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సాలె పెంటయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకుఅండగా ఉంటానని తెలిపారు. కార్యకర్తలు ఎవ్వరు కూడా నిరుత్సాహపడవద్దని వారందరికి అందుబాటులో ఉండి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా అదుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మఠం రాజశేఖర్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

తింసాన్‌పల్లికి పంచాయతీ హోదా

- గెజిట్ విడుదల చేసిన సర్కార్
- గోపాల్‌పూర్‌కు అనుబంధంగా ఉన్న గ్రామం..
- నాలుగు వందల జనాభాతో ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

తింసాన్ పల్లి గ్రామ ముఖచిత్రం

పెద్దేముల్, సెప్టెంబర్ 4 : గోపాల్‌పూర్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న రెవెన్యూ గ్రామం తింసాన్‌పల్లికి నూతన గ్రామ పంచాయతీ హోదాను కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. దీంతో పెద్దేముల్ మండలంలో మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య 38కి చేరింది. ఆరు వార్డులతో 400 మంది జనాభాతో ప్రస్తుతం తింసాన్‌పల్లి గ్రామం ప్రత్యేక గ్రామ పంచాయతీగా పరిగణించబడుతుంది. త్వరలో జరుగబోయే గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించిన అధికార యంత్రాంగం వార్డులవారీగా, స్త్రీ, పురుషుల, కులాల వారీగా, కుటుంబాల వారీగా, పోలింగ్‌స్టేషన్‌ల వారీగా ఓటర్ల ముసాయిదాను తయారు చేసే పనుల్లో నిమగ్నమైఉన్నారు.అందులో భాగంగా తింసాన్‌పల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా పరిగణించి అందులో మొత్తం ఓటర్ల వివరాలు, స్త్రీ,పురుషులు, కులాలు, పోలింగ్ కేంద్రాలు, కుటుంబాల వారీగా వేరు చేస్తున్నారు.ఈ నెల 6న ముందస్తుగా వార్డుల వారీగా ఓటరు జాబితాలను అన్ని గ్రామ పంచా యతీలు, మండల పరిషత్ కేంద్రంతో పాటు,తింసాన్‌పల్లి నూతన గ్రామ పంచాయతీలో కూడా ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు.అదేవిధంగా ఈ నెల 7 నుంచి 13వ తేదీ వరకు ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాల పరిశీలన ఈ నెల 31న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు. తింసాన్‌పల్లి గ్రామం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడంతో రానున్న సర్పంచ్ ఎన్నికల్లో రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉంటే తమకు అనుకూలంగా ఉంటాయని పలువురు ఆశావాహులు చర్చించుకొంటున్నారు. మరోవైపు గ్రామంలో ఉన్న జనాభాలో అధిక జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని గుసగుస లాడుకొంటున్నారు.

పరిపాలన సౌలభ్యం కోసమే..

మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి అనుబంధ ఉన్న రెవెన్యూ గ్రా మం తింసాన్‌పల్లి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు అయింది. అందుకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేసింది.. పరిపాలన సౌలభ్యం కోసం తింసాన్‌పల్లి గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు కావడం సం తోషం. అనుబంధంగా, రెవెన్యూ గ్రామంగా ఉన్న తింసాన్‌పల్లి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి కానుంది.

- జర్నప్ప, ఎంపీడీవో, పెద్దేముల్

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పరిగి, సెప్టెంబర్ 4 : పరిగి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం పట్టణంలోని కేఎఆర్ గార్డెన్స్‌లో గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు జరుగుతుందని మండల విద్యాధికారి హరిశ్చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని ఉపాధ్యాయులందరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. పరిగి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా రాధిక(జెడ్పీహెచ్ఎస్ నెం.1, పరిగి), ఎల్.రాములు(జెడ్పీ హెచ్ఎస్ నెం.1, పరిగి), కె.భారతి (బాలికల ఉన్నత పాఠశాల, పరిగి), సుధాకర్(జెడ్పీహెచ్ ఎస్ నెం.1, పరిగి), ఎం.నీలవేణి(జెడ్పీహెచ్ఎస్, గడిసింగాపూర్), కనీస్ ఫాతిమా(జెడ్పీహెచ్ ఎస్, నస్కల్), ఆర్.రాజ్యలక్ష్మీ(యూపీఎస్, ఇబ్రహీంపూర్), వి.ధనుంజయ(ఎంపీపీఎస్, షోండేపూర్), బి.గంగాధర్(ఎంపీయూపీఎస్, కాళ్లాపూర్), జి.వెంకటయ్య(ఎంపీపీఎస్ గడిసింగాపూర్), బి.సుధాకర్(ఎంపీపీఎస్, మైసమ్మగడ్డ తాండ), తస్లీం(ఎంపీపీఎస్, నజీరాబాద్‌తాండ), జి.శ్రీనివాసరావు(ఎంపీపీఎస్, ఇబ్రహీంపూర్‌తాండ), టి.తిరుమలయ్య(ఎంపీపీ ఎస్, నర్సయ్యగూడ), జె.శ్రీనివాస్(ఎంపీయూపీఎస్ కాళ్లాపూర్), బి.మంజుల(ఎంపీపీఎస్ ఇబ్రహీంపూర్‌తాండ)లు ఎంపికైనట్లు ఎంఈవో తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

కులకచర్ల, సెప్టెంబర్ 4 : కులకచర్ల మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురిని ఎంపిక చేశారు. పాఠశాలల్లో ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతుగా పూర్తి సహకారం అందిస్తున్న ఉపాధ్యాయులు మంజుల, దేవులనాయక్, పాండు నాయక్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

బంట్వారం (కోట్‌పల్లి): రెండు మండలాల నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు అధికారులు బుధవారం ప్రకటించారు. కోట్‌పల్లి మండలం నుంచి బి .ఆంజనేయులు (ఎస్‌జీటీ కొత్తపల్లి), ఉమేశ్(జడ్పీహెచ్ఎస్ రాంపూర్, బి కొండయ్య (టీఎస్ఎంఎస్ బంట్వారం), బుచ్చిరెడ్డి (ఎస్ఎ జడ్పీహెచ్ఎస్ కోటపల్లి), ఫాతిమా బేగం (ఎస్ఏ జడ్పీహెచ్ఎస్ కోట్‌పల్లి)లు ఎన్నికైనట్లు ఎంఈవో చంద్రప్ప తెలియజేశారు. వీరికి గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సన్మానించనున్నట్లు తెలిపారు.

పరిగి ఎంపీడీవోగా ఎం.ఎ.కరీం

పరిగి, సెప్టెంబర్ 4 : పరిగి ఎంపీడీవోగా ఎం.ఎ.కరీం నియమితులయ్యారు. కులకచర్ల ఎంపీవోగా పనిచేస్తున్న కరీంను రిడిప్లోయ్‌మెంట్ పద్ధతిన పరిగి ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పరిగి ఎంపీవోగా పనిచేస్తున్న ఎం.విజయకుమార్ బషీరాబాద్ ఎంపీడీవోగా నియమితులయ్యారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నాగరాజు

వికారాబాద్, సెప్టెంబర్ 4 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ సీఐ నాగరాజు తెలిపారు. బుధవారం జిల్లా గ్రంథాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దే ఉండి డబ్బులు సంపాదించడం, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు ఆశ పడి చాలా మంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారన్నారు. డబ్బులు ఆశచూపించి నమ్మించి మోసం చేస్తారన్నారు. వీడియో కాల్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నామని ఓటీపీలు చెప్పాలని అడుగుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వికారాబాద్ పట్టణంలో ఓ వ్యాపారి వద్ద నుంచి రూ. 25లక్షలు సైబర్ నేరగాళ్లు కాజేశారన్నారు. ఇలాంటి సమయంలో వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ముందు జాగ్రత్తగా సైబర్ నేరగాళ్ల వలలో పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సురేశ్‌బాబు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు చురుకుగా పని చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విశ్వప్రసాద్

తాండూరు రూరల్, సెప్టెంబర్ 4 : క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అధికారులు చురుకుగా పని చేయాలని తాండూరు ఎంపీడీవో అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్‌అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా నర్సర్లీల్లో మొక్కల పెంపకం పై దృష్టి పెట్టాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున గ్రామాల్లో మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామాల్లో ఓటరు జాబితా సిద్ధం చేయడానికి కూడా సహకరించాలని కోరారు. హార్టికల్చర్ ప్లాంటేషన్, డ్రిప్ పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అటెండెన్స్ కూడా రెగ్యులర్‌గా వేయాలన్నారు. ప్రతి శుక్రవారం ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

పంటలపై జాగ్రత్తలు పాటించాలి

కొండాపూర్ కలాన్ గ్రామంలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ స్వరూప, ఏఈవో మంజుల

ధారూరు, సెప్టెంబర్ 4: అధిక వర్షాల వల్ల పత్తి పంటలో నీరు నిల్వ ఉండి ఉన్న పొలాలను కాలువల ద్వారా బయటికి పంపించాలని వికారాబాద్ డివిజనల్ వ్యవసాయశాఖ అధికారి స్వరూప అన్నారు. బుధవారం ధారూరు మండల పరిధిలోని కొండాపూర్‌కలాన్ గ్రామంలో నాలుగు రోజులుగా అధిక వర్షం కురవడంతో దెబ్బతిన్న పత్తి పంటను వ్యవసాయ విస్తరణ అధికారి మంజులతో కలిసి పరి శీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల దెబ్బ తిన్న పంటలను పరిశీలించి, నష్టం అంచనా వేశామన్నారు. వర్షానికి దెబ్బ తిన్న పంటలు త్వరగా కోలుకోవడానికి 19;19;19 యూరియా 10గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. వేరుకుళ్లు సోకిన పత్తి పంటలను మూడు గ్రాములు లీటర్ కాఫర్ ఆక్సిక్లోరైడ్ కలిపి పత్తి పంట మొదళ్ల దగ్గర పోయాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమేశ్ రైతులు తదితరులు ఉన్నారు.

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

ధారూరు: శాంతిసమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దేముల్: మాట్లాడుతున్న తాండూరు రూరల్ సీఐ ఎన్.అశోక్

ధారూరు, సెప్టెంబర్ 4: రాబోయే వినాయక చవితి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ధారూరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీలు, రాజకీయ నాయకులు, మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి పది గంటల తర్వాత ఎలాంటి సౌండ్ పెట్టరాదని, ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ఆర్గనైజర్‌లపైనే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారూరు ఎంపిడీవో నర్సింహులు, తహసీల్దార్ షాజిదా బేగం, సీఐ రామకృష్ణ, ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల వినాయక మండపాల కమిటీ సభ్యులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్: గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, కాదని ఎవరైనా డీజేలను ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తాండూరు రూరల్ సీఐ ఎన్.అశోక్ హెచ్చరించారు.బుధవారం పెద్దేముల్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కె.గిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తి భావంతో,మతసామరస్యంతో జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలన్నారు. పోలీసు, విద్యుత్ శాఖ అనుమతులను పొందాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్పించవద్దన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బక్కన్న, మాజీ జెడ్పీటీసీ ధారాసింగ్, కోట్‌పల్లి మార్కె ట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎస్.నారాయణ రెడ్డి, నాయకులు పి.మహిపాల్ రెడ్డి,ఎస్.నరేశ్ రెడ్డి, విద్యాసాగర్, ఎన్.ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీణ్‌కుమార్ గుప్తా, లొంకా నర్సింహులు,మహమ్మద్‌శుబ్లి, రఫీక్, చంద్రప్ప, శ్రావణ్ కుమార్, వీరప్ప, రాము నాయక్,వడ్ల ఆనందం, మైహూజ్, సురేశ్,నర్సింహులు, ఎండీ. రియాజ్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్,కానిస్టేబుల్‌లు బాల్‌రాజ్, మున్నయ్య,జగన్,సంతోష్‌కు మార్, మురళి, రవి, మాసయ్య, అంజి,భీమ్ రెడ్డి,ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

బంట్వారం: ప్రజలు శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని ఎస్ఐ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. త్వరలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని బుధవారం మండలంలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రతినిధులు, గ్రామ ప్రముఖులతో శాంతి సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక మండపాల వద్ద రాత్రివేళలో ఎవరో ఒకరు తప్పక ఉండాలని, విద్యుత్ కనెక్షన్‌లను జాగ్రత్తలతో నిర్వహించాలన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు పనులు ప్రారంభం

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 4 : గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి నుంచి కొత్తూరు వరకు రూ.3.10 కోట్లతో చేపట్టే డబుల్‌రోడ్డు పనులను బుధవారం ఆయన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, పార్టీ నేత భీంరావు పాల్గొన్నారు.

కుమ్మరి కులవృత్తిని ప్రోత్సహించాలి

- మట్టి గణపతులను పూజించాలి

వికారాబాద్, సెప్టెంబర్ 4 : జిల్లాలోని కుమ్మరి కులవృత్తుల వారిని ప్రోత్సహించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి గణపతులను పూజించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం నుంచి శిక్షణ పొందిన కుమ్మరుల వద్ద నుంచి మట్టి గణపతులు విక్రయించాలన్నారు. మట్టి గణపతులు కావలసిన వారు వీరిని సంప్రదించగలని తెలిపారు. వికారాబాద్‌లో కుమ్మరి అంజిలయ్య 9966466982, పరిగిలో కుమ్మరి గౌరీ శంకర్ 9676038986 , తాండూర్‌లోలో కుమ్మరి శ్రీశైలం 9640518846, కొడంగల్ లో కుమ్మరి అంజిలయ్య 9391645200 లను సంప్రదించాలని సూచించారు.

నేడు అంబేద్కర్ భవన్‌లో

శాంతి సమావేశం

వికారాబాద్, సెప్టెంబర్ 4 : రాబోయే పండుగలు వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీల దృష్ట్యా అంబేద్కర్ భవన్‌లో గురువారం ఉదయం 11 గంటలకు శాంతి సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఐ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. వికారాబాద్ పట్టణంలో వినాయక మండపాల నిర్వాహకులతో పాటు వికా రాబాద్ పోలీస్ పరిధిలోని గ్రామాల వినాయక మండపాల నిర్వాహకులతో, హిందూ ఉత్సవ కమిటీ , ముస్లిం కమిటీ , క్రిస్టియన్ కమిటీ పెద్దలతో సమావేశం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరు అవుతారన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ, ముస్లిం, క్రిస్టి యన్ మత పెద్దలు సకాలంలో పాల్గొనాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందాలతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఓటర్ల జాబితా త్వరగా పూర్తి చేయాలి

ఓటరు జాబితాపై అధికారులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవోలు

దోమ, సెప్టెంబర్ 4 : ఓటర్ల జాబితాను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేష్‌బాబు అన్నారు. దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయితీ కార్యదర్శులు, బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అసెంబ్లీ వారిగా, గ్రామ పంచాయితీల వారిగా ఓటర్ల జాబి తాను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఫామ్ 06లో ఫార్మట్‌లో వివరాలు నింపి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అడ్రస్‌లో మార్పులు చేసుకునే వారు ఫామ్ 08 ఫార్మట్‌లో వివరాలు పూరించి ఈ నెల 17 వరకు సమర్పించాలని తెలిపారు. ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సరి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సోమలింగం, ఏపీవో దస్తయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించిన సీఎస్ఎఫ్ బృందం

బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సీఎస్ఎఫ్ ప్రతినిధులు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 4 : సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ (సీఎస్ఎఫ్) ప్రతినిధుల బృందం బుధవారం మండలంలోని పాఠశాలలను సందర్శించింది. బొంరాస్‌పేట, తుంకిమెట్ల, నాగిరెడ్డిపల్లి, చౌదర్‌పల్లి ప్రాథమిక పాఠశాలలను, రేగడిమైలారం మండల పరిషత్ ఉన్నత పాఠశాలను బృందం ప్రతినిధులు ఈశ్వర్, నందు, శాలెట్‌లు సందర్శించి విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాల సాధనకు విద్యాశాఖ అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును, ఉపాధ్యాయుల అనుభవాలను, ఇబ్బం దులను అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధికి ఇంకా ఏం చేస్తే మెరుగ్గా ఉంటుంది అనే విష యాలను అడిగి వారు తెలుసుకున్నారు. వారి వెంట ఎంఈవో రాంరెడ్డి, ఎస్ఆర్‌పి వీరేశం, బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం హరిలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
It is hereby informed to the General Public that our client Sri Tatineni Uday Kumar, C/o. Sri T. Sudhakar Rao, R/o. Flat No.201, Block-E, 2nd Floor, Jains Carlton Creek Lanco Hills Road, Manikonda, Hyderabad-500089, is dealing with Sri Mohd Hussain, S/o. Sri Mohd. Farooq, R/o. H.No. 19-4-274/1/B/14, BNK colony, Zoo Park, Bhadurpura, Hyderabad-500064, for purchase of all the piece and parcel of open plot No. 55 (257.00),56 (150.00), 57(150.00), 58(150.00), 75(150.00), 76(150.00), 77(150.00)& 78(257.00) Total admeasuring 1414.00 Sq. yards or 1182.24 Sq.Mts, in Sy.No.100,101&102 Situated at "REVERINE GOLD" "SURARAM VILLAGE" Farooqnagar Mandal (New), Balanagar mandal (Old), Ranga Reddy Dist.(Formerly Mehaboobnagar District), Telangana,bounded as NORTH:: Plot No. 59 & 74, SOUTH :: 60' WIDE ROAD, EAST :: '25' FEET ROAD, WEST:: 30' WIDE ROAD.
and our client is going to entered into a Agreement of sale with the above said Vendor. It also represented by the vendor that there is a misplace of the original document vide doc no 9186/2018 SRO Farooqnagar and have completed all the required legal formalities.
In this regard, if any person/persons/financial institutions/bankers/ Public or private organizations, having any right, title, claim, interest or any disputes over the above mentioned property, please contact the undersigned along with relevant original documents within (07) days from the date of publication. Otherwise, our client would go for further transaction and thereafter no claims or objections will be entertained and the same will be treated as null and void.
G.SAI SOURISH RAO, Advocate
NEERAJA NILAYAM, Ashok Manipuri Colony, Sanikpuri, E.C.I.L Post, HYDERABAD -500 062. CELL : 8686777222.

రెండు బైకులు ఢీ .. మహిళ మృతి

పూడూరు, సెప్టెంబర్ 4 : హైదరాబాద్ బీజాపూర్ హై వే రోడ్డు పూడూరు మండల కేంద్రం స్టేజీ వద్ద రెండు బైకులు ఢీ కొని ఓ